# బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం సుభిక్షం

- అభివృద్ధిని కొనసాగించేందుకు మంత్రి జగదీశ్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలి
- ఎన్నికల ప్రచారంలో గుంటకండ్ల సునీతాజగదీశ్‌రెడ్డి



సూర్యాపేటలోని 31వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న గుంటకండ్ల సునీతా జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 30 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర సుభిక్షంగా ఉంటుందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి పట్టం కట్టాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం పట్టణంలోని 31వ వార్డులో కౌన్సిలర్ కొండపల్లి నిఖిలా దిలీప్‌రెడ్డి, మహిళా ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఆప్యాయంగా పలు కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని అభివృద్ధిని చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సూర్యాపేట మున్సిపాల్టీ మరింత అభివృద్ధి సాధించాలంటే ఎమ్మెల్యేగా జగదీశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కదిలిన గులాబి దండుతో వార్డులన్నీ గులాబిమయంగా మారాయి.

## బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి

సూర్యాపేట రూరల్ : బీఆర్ఎస్ పార్టీ, మంత్రి జగదీశ్‌రెడ్డితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బాలెంల వంగాల శ్రీనివాస్‌రెడ్డి, గాంధీనగర్‌లో 13వార్డు పార్టీ అధ్యక్షుడు ఎస్‌కె. రఫీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి జగదీశ్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామసాని శ్రీనివాస్ నాయుడు, బానోతు జానునాయక్, మామిడి తిరుమళ్, ఉప్పలయ్య, వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బాలెంలలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

# సుంకరి రమేశ్‌కు మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ



రమేశ్‌ను పరామర్శిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 30 : అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకుడు, సూర్యాపేట మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్ సుంకరి అరుణ భర్త రమేశ్‌ను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పరామర్శించారు. సోమవారం సాయంత్రం ఆసుపత్రికి వెళ్లిన మంత్రి రమేశ్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీచేశారు. ఆయనకు ఉత్తమ వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మంత్రి వెంట నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి, జడ్పీ వైస్‌చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ ఉన్నారు.

# మంత్రి జగదీశ్‌రెడ్డి గెలుపు కోసం విజయవాడకు పాదయాత్ర

బొడ్రాయిబజార్, అక్టోబర్ 30: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని కోరుతూ సూర్యాపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు లక్ష్మణ్ సోమవారం ఇంద్రకీలాద్రి (విజయవాడ)లో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన విజయవాడకు పాదయాత్రగా వెళ్లి మంత్రిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ మంత్రి జగదీశ్‌రెడ్డిపై ఉన్న అభిమానంతో భవానీ మాల ధరించి ఇరుముడితో పాదయాత్రగా విజయవాడకు వచ్చినట్లు తెలిపారు.



దుర్గమ్మ ఆలయ సన్నిధిలో లక్ష్మణ్

# బీఆర్ఎస్‌కు హమాలీల మద్దతు

- ఏకగ్రీవ తీర్మానం



బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న హమాలీలు

బొడ్రాయిబజార్, అక్టోబర్ 30 : బీఆర్ఎస్ వెంటే తాము ఉంటామని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జయలక్ష్మి పార్ బాయిల్డ్‌కు చెందిన హమాలీలు సోమవారం బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గురూజీ మాట్లాడుతూ హమాలీల హక్కుల సాధనలో బీఆర్‌టీయూ రాజీ లేకుండా పోరాడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైస్ ఇండస్ట్రీస్ షెడ్యూల్ జాబితాలో చేర్చాలని, హమాలీలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, అసంఘటిత రంగంలో పని చేస్తున్న హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట నియోజకవర్గ అభివృద్ధికి, కార్మిక సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డిని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్మికవర్గం ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో హమాలీలు, నాయకులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ మహాసభను విజయవంతం చేయాలి

బొడ్రాయిబజార్, అక్టోబర్ 30: రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృసంఘం ఆధ్వర్యంలో నవంబర్ 5న హైదరాబాద్‌లో నిర్వహించే విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మహాజన సభను విజయవంతం చేయాలని తెలంగాణ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం జిల్లా అధ్యక్షులు పోతుగంటి వీరాచారి పిలుపునిచ్చారు. సోమవారం సంఘం కార్యాలయంలో సభ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కట్టోజు గోపి, పట్టణ అధ్యక్షులు కడవెండి సతీష్, జనగాం వీరాచారి, ఆయా మండలాల అధ్యక్షులు బెజ్జంకి ఉపేంద్ర చారి, సీతారామాచారి, పోలోజు వెంకటేశ్వర్లు, పర్వతం శ్రీదరాచారి, లింగాచారి, కాసోజు పాండురంగాచారి, జనార్ధనాచారి పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో నిఘా కట్టుదిట్టం

- 24గంటల పాటు వాహన తనిఖీలు
- చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు
- కలెక్టరేట్‌లో కెమెరాల మానిటరింగ్

సూర్యాపేట, అక్టోబర్ 30: ఎన్నికల వేళ అక్రమాలు జరగ కుండా అధికారులు సరిహద్దుల్లో నిఘా కట్టుదిట్టం చేశారు. ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు నగదు, వస్తువులు, మద్యం, ఇలా ప్రలోభాలకు గురిచేసే ఏ వస్తువు రా కుండా సరిహద్దులలో చెక్ పోస్టులను ఏర్పాటుచేశారు. చెక్‌పో స్టుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని కలెక్టరేట్‌లో మానిట రింగ్ చేస్తున్నారు.

## తనిఖీలు ముమ్మరం

ఎన్నికల సమీపిస్తుండటంతో ఎన్నికల అధికారులు జిల్లాలో 24గంటల పాటు తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లా సరిహద్దుల నుంచి వస్తున్న అక్రమ నగదు, మద్యం, వస్తువులను అడ్డుకునేందుకు జిల్లా అధికారులు ఏడు అంతర్రాష్ట్ర సరిహద్దులు, ఎనిమిది అంతరజిల్లా సరిహద్దులను ఏ ర్పాటుచేసి నిరంతరం తనిఖీలు చేపడుతున్నారు. అనుమతు ల్లేకుండా జిల్లాలోకి వస్తున్న నగదు, బంగారం, మద్యం, ఇతర వస్తువు లు సీజ్‌చేసి జిల్లా అధికారులకు అప్పగిస్తున్నారు. ప్రతి చెక్ పోస్టు వద్ద రెండు చొప్పున సీసీ కెమెరాలను ఏర్పాటుచేశారు. వాహనం తనిఖీచేసే విధా నం రికార్డు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## 15 చెక్ పోస్టులు

సూర్యాపేట జిల్లాకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సరిహద్దుతో పాటు నల్గొండ, జనగాం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు సరిహద్దులు. ఈ ప్రాంతాలకు రాకపోకలు జరిపే 15 ప్రాంతాలను గుర్తించిన అధికారులు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్టులైన చింత్రియాల, మఠంపల్లి, మహంకాళిగూడెం, పులిచింతలప్రాజెక్ట్, బుగ్గమాదారం, దొండపహాడ్, రాంపురం ఎక్స్ రోడ్డు.

అంతర్‌జిల్లా చెక్ పోస్టులు మామిళ్లగూడెం, శాంతినగర్, టెకుమట్ల, బీమారం, కుంటపల్లి, తిరుమలగిరి, వెలిశాల ఎక్స్ రోడ్డు, జుపాడుల వద్ద ఈ చెక్ పోస్టులను ఏర్పాటుచేశారు. ఒక్కొక్క చెక్ పోస్టు వద్ద 2 సీసీ కెమెరాల చొప్పున 30 సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి పర్యవేక్షిస్తున్నారు. చేశారు. వాటి లింక్‌లను కలెక్టరేట్‌లోని ఐటీ వింగ్ రూంకు కనెక్ట్ చేసి మానటరింగ్ చేస్తున్నారు. చెక్ పోస్టుల వద్ద 24 గంటల పాటు తనిఖీ చేసేలా సిబ్బందిని నియమించారు.

## ఇప్పటివరకు 1.05కోట్లు స్వాధీనం

ఎన్నికల కోడ్ అమలైనప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు చెక్ పోస్టుల వద్ద రూ. 1.05కోట్లు నగదు, వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మఠంపల్లి చెక్ పోస్టు వద్ద రూ.13,03,000 నగదు పట్టుబడగా పులిచింతల ప్రాజెక్ట్ చెక్ పోస్టు వద్ద రూ. 4,74,500 నగదు ,దొండ పహాడ్ వద్ద రూ. 2,00,000నగదు రాంపురం ఎక్స్ రోడ్డు వద్ద నగదు, ఇతర వస్తువుల కలిపి దాదాపు 86,12,868పట్టుబడినట్లు అధికారులు చెప్పారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వరంగ సంస్థ

**అస్సెట్ రికవరీ శాఖ**
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్ - 500 038.

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధన చూడండి)

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా : M/s. సెల్ వరల్డ్ సేల్స్ అండ్ సర్వీసెస్ ప్రాతినిధ్యం వహిస్తున్న దాని ప్రొప్రైటర్ శ్రీ షేక్ నజీర్,** 3-156, కోదాటి కాంప్లెక్స్, మెయిన్ రోడ్, కోదాడ, సూర్యాపేట జిల్లా తెలంగాణ - 508206. **యజమాని/తనఖాదారు : శ్రీ షేక్ నజీర్, తండ్రి షేక్ గోరేమియా,** ఇం.నం.11-145/48/5/B, టీచర్స్ కాలనీ, మినీ బైపాస్ పక్కన, మేళ్లచెరువు రోడ్, కోదాడ, సూర్యాపేట జిల్లా తెలంగాణ - 508206. **హామీదారులు/తనఖాదారులు : Ms. షేక్ ఉమ్మె సల్మా,** తండ్రి షేక్ నజీర్, ఇం.నం.11-145/48/5/B, టీచర్స్ కాలనీ, మినీ బైపాస్ పక్కన మేళ్లచెరువు రోడ్, కోదాడ, సూర్యాపేట జిల్లా తెలంగాణ -508206. **శ్రీ షేక్ జబ్బార్** తండ్రి చిన్న జాన్ షేక్, ఇం.నం..4-53, శోభనాద్రిగూడెం, అడ్లూరు, మేళ్లచెరువు మండలం, సూర్యాపేట-508206. **శ్రీ షేక్ బడే సాహెబ్ తండ్రి మదర్సాహెబ్,** ఇం.నెం.2-10, రంగయ్యగూడెం పాలవరం, నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా-508206.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం : 31.08.2023 నాటికి రూ. 2,34,39,811.71 పై. మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు.

**విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ**

**ఆస్తి నెం.1 :** సేల్ డీడ్ నెం. 672/2015 తేది: 09.02.2015 ప్రకారం షేక్ జబ్బార్‌కు చెందిన అంబేద్కర్ కాలనీ న్యూ ప్లాటింగ్ ఏరియా, కోదాడ, సర్వే నెం.820/1, బ్లాక్ నెం.11లో ఉన్న 263 చదరపు గజాల విస్తీర్ణంలో ఓపెన్ ప్లాట్ నెం.1. సరిహద్దులు: ఉత్తరం: బోడ శ్రీనివాసరావు మరియు ఇతరులకు చెందిన భూమి , దక్షిణం: మసీదు, తూర్పు: మున్సిపాలిటీ రోడ్, పశ్చిమం: ప్లాట్ నెం.12. రిజిస్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.672/2015 తేది: 09.12.2015 SRO **కోదాడ వద్ద నమోదైనది.**

**ఆస్తి GPS కోఆర్డినేట్స్: 16.990269 & 79.956439**

**రిజర్వు ధర రూ.12,00,000/- బయానా రూ.1,20,000/- బిడ్ పెంపుదల రూ. 12,000/-**

**ఆస్తి నెం.2 :** సేల్ డీడ్ నెం.5798/2005 ప్రకారం Ms. షేక్ ఉమ్మె సల్మాకు చెందిన కోదాడ, బొడ్రాయి ఏరియా, బ్లాక్ నెం.6 వద్దగల 145 చ.గజాల విస్తీర్ణం భూమిపై ఉన్న ఇం.నం. 6-72 కలిగిన నివాస ఇల్లు. సరిహద్దులు: ఉత్తరం: 24 అడుగుల గ్రామ పంచాయతీ రోడ్డు, దక్షిణం: షేక్ అజీమ్ మియాకు చెందిన భూమి, తూర్పు: 18 అడుగుల గ్రామ పంచాయతీ రోడ్, పశ్చిమం: అద్దెంకి కృష్ణమూర్తికి చెందిన ఇల్లు. గమనిక: భూమి ప్రకారం ప్లాట్ విస్తీర్ణం 190 చదరపు గజాలు, వాస్తవ కొలతల ప్రకారం ప్లాట్ విస్తీర్ణం 145 చదరపు గజాలు మాత్రమే. రిజిస్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5798/2005 తేది: 15.12.2005 SRO **కోదాడ వద్ద నమోదైనది.**

**ఆస్తి GPS కోఆర్డినేట్స్: 16.997732 & 79.962751 తదుపరి వివరాలకు సంప్రదించండి: 9885333877**

**రిజర్వు ధర రూ. 22,50,000/- బయానా రూ. 2,25,000/- బిడ్ పెంపుదల రూ. 22,500/-**

**ఇ-వేలం తేది మరియు సమయం: 16-11-2023, మ॥12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-వేలం వెబ్‌సైట్: www.mstcecommerce.com**

**బయానా మొత్తం దాఖలు కొరకు ఆఖరి తేది: వేలం సమయం వరకు**

**పై ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: 10-11-2023న మ॥ 1.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య**

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు **https:"www.unionbankofindia.co.in, https:"www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp"**లో ఏర్పాటు చేయబడిన లింక్ చూడగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: **https:" www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp".** ఆసక్తిగల బిడ్డరు **అధీకృత అధికారులు** 249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, SR నగర్, హైదరాబాద్ – 500 038, తెలంగాణ వారిని సంప్రదించవచ్చును. మొబైల్ నం. 9391315006

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన**

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

**తేది: 26-10-2023,**
**ప్రదేశం: హైదరాబాద్**

**అధీకృత అధికారి**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.**